క్లుప్తంగా

ప్లాట్ల కేటాయింపు



మల్హర్: ఓపెన్ కాస్ట్ ఏర్పాటులో భాగంగా మండలంలోని తాడిచర్ల ఎస్సీ కాలనీలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు రెండవ విడతలో పీడీఎఫ్ జాబితా ఆధారంగా భూపాలపల్లి ఆర్డీఓ శ్రీనివాస్ బుధవారం ఆర్అండ్ఆర్ ప్లాట్లను కేటాయించారు. పీడీఎఫ్ జాబితాలోని లబ్ధిదారలకు డ్రా పద్ధతిన మనిషికి రెండు గుంటల చొప్పున ప్లాట్ (ఇంటి స్థలం) కేటాయించి, రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. త్వరలోనే జాబితా ప్రకారం అర్హులైన ప్రతి నిర్వాసితుడికి డ్రాప్ పద్ధతి ప్లాట్ ఇవ్వడం జరుగుతందని, ఎవరు ఆందోళన చెంద వద్దని నిర్వాసితులకు ఆర్డీఓ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, ఎంపీటీసీ రావుల కల్పన మొగిళి, తాడిచర్ల, కాపురం భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేశ్, ఏఎమ్మార్ పీఆర్ఓ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం తనిఖీ

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ అక్యురెన్సీ క్వాలిటీ అస్యురెన్స్‌గా ప్రకటించుటకు గాను డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య, డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో స్టేట్ అసెస్‌మెంటర్ రాధా, జిల్లా క్వాలిటీ మేనేజర్ డాక్టర్ భాను బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని వసతులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు నవత, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేకర్, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మల్హర్: మండలంలోని కొండంపేటలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ అడ్డూరి కుమారస్వామి బుధవారం ప్రారంభించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ పథకం ద్వారా రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

బోరు పనులు..

గణపురం: మండలంలోని లక్ష్మారెడ్డి పల్లె గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర సహిత అభయాంజనేయ స్వామి ఆలయం, గాంధీనగర్ గ్రామంలోని బేతేస్తు ప్రార్థన ఆవరణలో భక్తుల సౌకర్యార్థం మంచినీటి బోర్లు వేయించారు. ఈ పనులను సర్పంచ్‌లు విజయఅశోక్‌రెడ్డి, మమత ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అ తని సొంత డబ్బులతో ఉచితంగా బోర్లను వేయించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మొక్కల పరిశీలన



మహదేవపూర్: మండలంలోని సూరారం గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలను ఎంపీడీఓ శంకర్‌నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. మొక్కలకు నీరు పట్టించాలని, మొక్కల చుట్టూ పెరిగిన కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు వాచర్ల సహాయంతో తొలగింప చేయాలనిఅన్నారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీఓ రమేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



గణపురం: శాసన మండలి వైస్ చైర్మన్‌గా ఎన్నికైన తరువాత మొట్టమొదటి సారిగా వరంగల్‌కు వచ్చిన బండా ప్రకాశ్‌ను ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య ఆధ్వర్యంలో నాయకలు కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు చాడకిష్టస్వామి, నాయకులు ఆకుల తిరుపతి, ఆకుల రాజయ్య, జోడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక



మల్హర్: మండలంలోని నాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కన్నూరి రవి, బూత్ కమిటీ అధ్యక్షుడిగా కన్నూరి అశోక్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఇసనపు రవి, నాయకులు జంపన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు దారులతో ప్రమాదాలు

- రోడ్లకు ఇరువైపులా దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలు
- రహదారులకు ఆనుకొని ఉన్న కరెంటు స్తంభాలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



లెంకలగడ్డ-పంకెన రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు



నీలంపల్లి - ముకునూరు వెళ్లే దారిలో పెరిగిన పిచ్చి మొక్కలు



పంకెన-లెంకలగడ్డ మార్గంలో రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న చెట్టు

పలిమెల: మండలంలోని రోడ్ల గుండా వెళ్లాలంటేనే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో బిక్కు బిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. ఏ మూల మలుపు వద్ద ఏ వాహనం ఎదురు అవుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. మండలంలోని లెంకలగడ్డ-పలిమెల, బూరుగ్గుడెం-ముకునూరు వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపు పిచ్చి మొక్కలు పెరిగి ఇరుకు రోడ్లుగా మారాయి. దానికి తోడు రోడ్లపైనే విద్యుత్ స్తంభాలు, చెట్లు ఉండటంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు.

జంకుతున్న వాహనదారులు..

మండలంలోని లెంకలగడ్డ నుంచి ముకునూరు వరకు రోడ్లపైనే భారీ చెట్లు, కరెంట్ స్తంభాలు, దట్టమైన పిచ్చి మొక్కలు పెరగడంతో ఈ దారిలో నిత్యం ప్రమాదాల జరుగుతున్నాయి. దీంతో ఈ మార్గాన వెళ్లాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో వాహనదారులు చెట్లకు, కరెంట్ స్తంభాలకు ఢీకొని ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల మోదేడు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కరెంట్ స్తంభానికి ఢీకొని మృత్యువాత పడ్డారు.

రోడ్డు ప్రమాదంతో అప్పుల పాలయ్యా...



మహదేవ్‌పూర్‌కు వెళ్లి రాత్రి సమయంలో వస్తుండగా రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న చెట్టు కనిపించకపోవడంతో ఢీకొని ప్రమాదానికి గురయ్యాను. దీంతో తీవ్ర గాయాలు కావడంతో రూ.3 లక్షల వరకు ఆస్పత్రి ఖర్చులు అయ్యాయి. అసలే పేదరికంలో ఉన్న నేను ఈ ప్రమాదంతో అప్పుల పాలు కావాల్సి వచ్చింది.

\- కలుగూరి సదవలి, పంకెన

కరెంట్ స్తంభాలు తొలగించాలి



రోడ్లపై ప్రమాదకరంగా ఉన్న కరెంట్ స్తంభాలు, పిచ్చి మొక్కలతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చాలా మంది ప్రమాదాల బారిన పడి తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వాటిని తొలగించాలి.

\- కుమ్మరి తిరుపతి, పలిమెల

అర్హులైన వారికి భూ పట్టాలిస్తాం..



మాట్లాడుతున్న జెడ్పీటీసీ గొర్రె సాగర్

చిట్యాల: అర్హులైన వారందరికి భూ పట్టాలు అందజేయడం జరుగుతుందని రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తహసీల్దార్ సరిగోమ్ముల సమ్మయ్య, జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. బుధవారం మండలంలోని నైన్‌పాక రెవెన్యూ శివారులో గల వరికోల్‌పల్లి రైతులతో రైతువేదికలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొంతకాలంగా వరికోల్‌పల్లి గ్రామానికి చెందిన రైతులు భూ సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సర్వేనంబర్ 440లో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రికార్డులలో ఉండి సాగు చేసుకుంటున్న రైతులకు ఆన్‌లైన్ లేకపోవడం, పట్టాదారు పాసుబుక్కులు నిలిపివేడం గత కొంతకాలంగా ఇబ్బందులు నెలకొన్నాయని అన్నారు. అలా కాకుండా కాస్తులో ఉన్న అర్హులైన రైతులందరికీ తప్పకుండా పట్టాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నైన్‌పాక, వరికోల్‌పలి సర్పంచ్‌లు తోట్ల లక్ష్మీ ఐలయ్య, పెండెల సాంబయ్య, ఎంపీటీసీ కట్టెకోళ్ల రమేశ్, ఆర్ఐ రాజు, సర్వేయర్ హరీష్, రైతులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ ధర్మరాజు

మొగుళ్లపల్లి: బ్యాంకు ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎస్‌బీఐ మేనేజర్ ధర్మరాజు అన్నారు. బుధవారం ఎస్‌బీఐ బ్యాంక్ మహాలాగిన్ డే సందర్భంగా వెలుగు మండల సమైక్య ఏపీఎం రవివర్మను బ్యాంకు మేనేజర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లింపులు చేస్తున్న మహిళల తీరు స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు వ్యాపార విస్తరణ, వివిధ రకాల ఆదాయ మార్గాల కోసం బ్యాంకు ఎప్పుడు హితోధికంగా ముందుంటుందని పేర్కొన్నారు. బ్యాంకు పరిధిలోని స్వయం సహాయక సంఘాలు 100% రుణాలను తిరిగి చెల్లింపులు చేస్తున్నాయని ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని మహిళలను కోరారు. బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి వీఓఏలు మహిపాల్,శంకర్, పావని పాల్గొన్నారు.

సింగిల్‌విండో వైస్‌చైర్మన్‌పై కేసు

మహాముత్తారం: మండలంలోని నల్లగుంట మీనాజీపేట గ్రామంలో బీజేపీ నాయకులు నూతనంగా నిర్మించిన జెండా గద్దెను కూల్చిన సంఘటనలో మహాముత్తారం సింగిల్‌విండో వైస్‌చైర్మన్ అనీల్ రెడ్డి, అతనిసోదరుడు దేవేందర్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సిరికొండ సందీప్‌రావు ఈ నెల 12న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోర్టు అనుమతితో ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

టిప్పర్, బస్సు ఢీ.. 20 మందికి గాయాలు



ఢీకొన్న వాహనాలు

టేకుమట్ల(రేగొండ): టిప్పర్, బస్సు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో 20 మందికి గాయాలయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లిలో బుధవారం జరిగిన ఘటనకు సంబంధించి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి నుంచి పరకాల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, పర్కాల నుంచి భూపాలపల్లికి వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 20మంది ప్రయాణికులు గాయపడ్డారు. టిప్పర్ వెనకాలే వస్తున్న ఓ కారు వెనక నుంచి టిప్పర్‌ను ఢీకొనగా కారు స్వల్పంగా ధ్వంసం కాగా కారులో ప్రయానిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదని తెలిపారు. ప్రమాదస్థలానికి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి చేరుకుని గాయపడినవారిని అంబులెన్స్‌లో పరకాల ఆస్పత్రికి తరలించి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

రాజకీయాల్లోకి రాక ముందే సేవలు



మాట్లాడుతున్న జనార్దన్

కాటారం: పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు రాజకీయాల్లోకి రాకముందు నుంచే ట్రస్ట్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, నాయకులు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు అన్నం పెడితే కాంగ్రెస్ నాయకులు తమ అక్కసును వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. కళాశాలలో పేద విద్యార్థుల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో ట్రస్ట్ ద్వారా మధ్యాహ్న భోజనం పెడుతుంటే కాంగ్రెస్ నాయకులు ఎన్నికల స్టంట్ అంటూ మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో పుట్ట మధు ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదవారికి అండగా నిలుస్తున్నారని స్పష్టం చేశారు. మధును, ట్రస్ట్ సేవలను విమర్శించే ముందు కాంగ్రెస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, సబ్‌డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిల రవి, ఎస్సీసెల్ అధ్యక్షుడు కొండగొర్ల వెంకటస్వామి, సీనియర్ నాయకులు మండల లక్ష్మారెడ్డి, ఊర వెంకటేశ్వర్‌రావు, దబ్బెట రాజేష్, బాలరాజు, శేఖర్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో అవినీతి పాలన



మాట్లాడుతున్న వెన్నంపల్లి పాపన్న

టేకుమట్ల: రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాపన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో రూ.వేల కోట్లను మాయం చేశారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్నో నిధులను కేటాయిస్తున్నారని, గొప్పలు చెప్పుకునేది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, జిల్లా నాయకులు బట్టల మొగిళి, బిల్ల కొమురయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు కొలుగూరి రమేశ్, బండారి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళా వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

పలిమెల: మంథనిలో ఈనెల 20వ తేదీన పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జ్ జవ్వాజి తిరుపతి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధు వ్యక్తిగత సహాయకుడు రఘుప్రసాద్‌తో కలిసి జాబ్ మేళా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ.. ఈ జాబ్ మేళా ద్వారా 8వ తరగతి నుంచి పీజీ వరకు చదివిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో బహుళజాతి కంపెనీలతో పాటు స్థానిక కంపెనీలు కూడా పాల్గొని ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు పుష్పలత, సత్యనారాయణ, చిడెం నాగయ్య, నాయకులు మడే సత్యనారాయణ, జనగామ శ్రీనివాస్, గుమ్మడి శంకర్, ఆగ్గు శ్రీనివాస్, సంతోష్, ఎర్ర ముత్తయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో బంజారాలకు ప్రత్యేక గుర్తింపు

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం బంజారాలకు ప్రత్యేకంగా గుర్తింపునిచ్చి తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సేవాలాల్ సేనా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సేవాలాల్ సేనా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గిరిజనుల జనాభా ధమాష ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపిందన్నారు. జిల్లా కేంద్రంలో సేవాలాల్ కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయింపు పూర్తి కావచ్చిందన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి భారత్ ఫక్షన్‌హాల్ వరకు ఆశ్రమపాఠశాల విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శైలజ, ఎంపీపీ మండల లావణ్య సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్దు, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బుర్ర రమేశ్, మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌నాయక్, సింగరేణి గిరిజనుల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్, సెక్రటరీ హేమనాయక్, హాము నాయక్, రాజునాయక్, అజ్మీరా తిరుపతి, సంతోష్ నాయక్, సమ్మయ్య, దేవన్, జమ్ములాల్, తిరుపతి, రాజు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మండంలోని రంగాపురం, ఇస్సిపేట, మేదరమట్ల, అంకుషాపురం, మొగుళ్లపల్లి గ్రామాల్లో సుమారు రూ.1 కోటి 40 లక్షల అభివృద్ధి పనులకు శుకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చొరవతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తుందని, గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా దృష్టి లోపం ఉన్న వారికి డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య, మండల వైద్యాధికారి నాగరాణి ఆధ్వర్యంలో కళ్ల అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు జోరుక సదయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, సర్పంచులు సునీత, అరవింద్, చంద్రమౌళి, ధర్మారావు, డీఈ ఆత్మారావు, పీఆర్ఏఈ రమేష్ బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

యాత్రను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

గణపురం: నియోజకవర్గంలో ఈనెల 21, 22 తేదీల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టే హాథ్ సే హాథ్ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు కావటి రవీందర్, దూడపాక శంకర్, వెంపటి భువనసుందర్, ఎండీ చోటేమియా, ఓరుగంటి కృష్ణ, కన్నెబోయిన కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



చిట్యాల: మల్లయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సిరికొండ

టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్, ఎంపేడు, జోడుపల్లి, ఆశిరెడ్డిపల్లి, బూర్నపల్లికి చెందిన నానవేని ఐలయ్య, పొనగంటి కవిత, దూబల కందుల శంకరయ్య, జోడు పోశాలు, బుచ్చయ్య ఇటీవల పలు కారణాలతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కత్తి సంపత్, కొలిపాక రాజయ్య, డాక్టర్ బలరాం, వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, మహేందర్, మహేష్‌యాదవ్ ఉన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: మండలంలో పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ సిరికోండ మధుసూదనాచారి బుధవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన ముసాపూరి సరోజన ఇటీవల కిడ్నీ ఆపరేషన్ చేయించుకోగా ఆమెను, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కల్లచర్ల మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బావుసింగ్‌పల్లి గ్రామంలో మృతి చెందిన రాజయ్య, తోటకూరి రమణయ్య, నైన్‌పాక గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ భర్త నాగుల తిరుపతిలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు దొడ్డె శంకర్, జాలిగపు కిష్టయ్య, కోడెల రాయమల్లు, గురుకుంట్ల కిరణ్, హరికృష్ణ, జన్నే యుగేందర్, రాయిని శ్రీకాంత్, ఉప్పుల కిరణ్, వేణువంక శ్రీదేవి, ఈర్ల మల్లక్క, ముసాపూరి రవీందర్ తదితరులు ఉన్నారు.

కాయంపేట : మండలంలోని వసంతపూర్‌కు చెందిన ఇటుకాల రాజేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, సాయి పాల్గొన్నారు.

సేవాలాల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

టేకుమట్ల(రేగొండ): బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహరాజ్‌ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. బుధవారం రేగొండ మండలంలోని రామన్నగూడెంతండా ప్రాథమిక పాఠశాలలో సేవాలాల్ మహరాజ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి మాట్లాడారు. అహింసా సిద్ధాంతాన్ని వదిలి సన్మార్గంలో నడవాలని బంజారాలకు సేవాలాల్ పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ రవీందర్, హస్లీ, వినోద్, మణికంఠ, రాకేష్, యాకు, విద్యార్థులు పాల్గొన్నారు.